ప్రతి ఎకరాకు సాగునీరందిస్తాం

• ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పెంట్లవెల్లి/పెద్దకొత్తపల్లి/కొల్లాపూర్ రూరల్: ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మల్లేశ్వరంలో శనివారం రూ.33కోట్లతో మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెంట్లవెల్లి–మల్లేశ్వరం బ్రిడ్జితోపాటు మండల కేంద్రంలో 11/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించారు. మంచాలకట్టలో రూ.22లక్షలతో పల్లె దవాఖాన ప్రారంభించి, ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.5లక్షలతో మినీ కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ చేశారు. పెద్దకొత్తపల్లి మండలం ఆదిరాల్లలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. కొల్లాపూర్ మండలం సింగోటంలో ఆర్డీఓ నాగరాజుతో కలిసి 276 మందికి ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.


మల్లేశ్వరం మినీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ మల్లేశ్వరం మినీ ఎత్తిపోతలతో ఎంగంపల్లి, మల్లేశ్వరం, వేముకల్, మంచాలకట్ట రైతులకు సాగునీటి సమస్య తీరుతుందన్నారు. మల్లేశ్వరం పెద్దగుట్టను ఆయుర్వేద హబ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. సింగోటం గ్రామానికి గృహలక్ష్మి పథకం కింద 86 ఇళ్లు, గ్రామాభివృద్ధికి రూ.కోటి నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఎంపీపీ భోజ్యానాయక్, సర్పంచులు విజయకుమార్, నాగరాజు, భాగ్యమ్మ, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసులు, నరేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజేష్, నరేందర్‌గౌడ్, మతీన్, వెంకటేష్, వెంకట్ నర్సింహ, స్వాములు, నర్సింహ, చంద్రశేఖర్, కుర్మయ్య, కరుణాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆర్‌ఐటీఐలో ఉద్యోగ మేళా

మన్ననూర్: మండల కేంద్రంలోని ఆర్‌ఐటీఐ కళాశాలలో శనివారం క్వ్యూస్ కార్పొరేషన్, వరుణ్ మోటార్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ సింగ్ సూచన మేరకు ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాకు 68మంది హాజరయ్యారు. వీరిలో ఐదుగురిని ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. మరో 20మందిని తదుపరి ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయమ్మ, హఫీజ్ పాల్గొన్నారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఉప్పల



కల్వకుర్తిరూరల్: మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్‌ను శనివారం హైదరాబాద్‌లో మిషన్ భగీరథ కార్పొరేషన్ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్ కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని చెప్పారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని ఉప్పల వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట ఎంపీపీ నిర్మల, శ్రీశైలంగౌడ్, బుచ్చిబాబు, గోపాల్‌నాయక్, వెంకట్ తదితరులు ఉన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ

మన్ననూర్: మండలంలోని ఫరహాబాద్, పుల్లాయిపల్లి, మల్లాపూర్, అప్పాపూర్, భౌరాపూర్, సంగిడి గుండాలు చెంచు పెంటల్లో శనివారం వైద్య సిబ్బంది దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ప్రభుత్వ మలేరియా యూనిట్ ఆధ్వర్యంలో నల్లమల లోతట్టు ప్రాంతాల్లోని చెంచు పెంటల్లో దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తున్నట్లు డివిజన్ డిప్యూటీ మలేరియా అధికారి అశోక్‌ప్రసాద్ తెలిపారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

వెల్దండ: మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ రవికుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 35 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, మరుగుదొడ్లు, తాగునీరు తదితర వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ వెంట డీటీ శ్రీను ఉన్నారు. అదేవిధంగా హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై సీఐ సోమనర్సయ్య, ఎస్‌ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ తదితర పత్రాలను పరిశీలించారు.

శనైశ్వరాలయం కిటకిట

బిజినేపల్లి: మండలంలోని నంది వడ్డెమాన్ శనైశ్వరాలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి జ్యేష్ఠాదేవి సమేత శనైశ్వరుడికి తిలతైలాభిషేకం, గోత్రనామార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు గవ్వమఠం విశ్వనాథశాస్త్రి పాల్గొన్నారు.

మైనార్టీ భవనానికి శంకుస్థాపన

కల్వకుర్తి: మండలంలోని గుండూరులో రూ.5లక్షలతో మైనార్టీ భవన నిర్మాణానికి ఎంపీ రాములు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉన్నత పాఠశాలలో మనఊరు–మనబడి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, ఎంపీపీ మనోహర, నాయకులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారు..

బిజినేపల్లి: అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఇవ్వకుండా అవమానిస్తున్నారని శాయిన్‌పల్లి సర్పంచ్ అవంతిక ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సర్పంచ్ తీర్మానాలు ఇవ్వకపోవడం వల్ల తాను ఇచ్చిన నిధులు వెనక్కి పోతున్నాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తీర్మానాలు కావాలని ఒక్కరు కూడా తనను అడగలేదని పేర్కొన్నారు. చేసిన పనులకు బిల్లులు రాకుండా మండల ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని, గ్రామంలో చేసిన పనులకు ఉపసర్పంచ్ సంతకం చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తూ, ప్రజల్లో తనను అబాసుపాలు చేస్తున్నారన్నారు. గ్రామాభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు కలిగించలేదని గుడి ఎక్కి పలకడానికి సిద్ధంగా ఉన్నానని ఆమె సవాల్ విసిరారు.

విద్యార్థి అదృశ్యం

అచ్చంపేట రూరల్: మండలంలోని ఎద్దుమిట్ట తండాకు చెందిన విద్యార్థి సభావత్ మహేష్ అదృశ్యమైనట్లు సిద్ధాపూర్ ఎస్‌ఐ శేఖర్‌గౌడ్ తెలిపారు. నల్లగొండ జిల్లా డిండిలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న మహేష్.. శుక్రవారం కళాశాలకు వెళ్తానని చెప్పి వెళ్లి తిరిగిరాలేదని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు అతడి కోసం గాలించినా ఫలితం లేకపోయిందని, విద్యార్థి తండ్రి చంద్రు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ సేవలు

కల్వకుర్తిరూరల్: అంతర్జాతీయ స్థాయిలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రెసిడెంట్ విశ్వనాథం నాగేష్, జూలూరి రమేష్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని వాసవీ భవన్‌లో ఇరువెంటి బృందావనం రీజియన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంగా రీజియన్ పరిధిలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని విభిన్న వర్గాల ప్రజలకు వాసవీ క్లబ్‌తో సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఏడాదికి రూ.80కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, రమేష్, హరికృష్ణ, శ్రీధర్, గోపాల్, మనోహర్, రామకృష్ణ, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న విశ్వనాథం నాగేష్

అవార్డు ప్రదానం

వాసవీ క్లబ్ డిస్ట్రిక్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కల్మిచర్ల రమేష్‌కు కల్వకుర్తి వాసవీ భవన్‌లో అవార్డు ప్రదానం చేశారు. వాసవీ క్లబ్ సేవలు విస్తృతం చెయ్యడంలో రమేష్ పాత్ర ఎనలేనిదని రీజియన్ చైర్మన్ రమేష్ అన్నారు.

ఫార్మసీ వ్యవస్థ బలోపేతానికి కృషి


ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేస్తున్న ఫార్మసిస్టులు

నాగర్‌కర్నూల్ క్రైం: రాష్ట్రంలో ప్రభుత్వ ఫార్మసీ వ్యవస్థను బలోపేతం చేయడంతోపాటు ప్రైవేటులో ఫార్మసీ విద్య అభ్యసించిన వారందరికీ ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని టీఎన్‌జీఓ మెడికల్ ఫోరం అధ్యక్షుడు ఆర్.శ్రీనివాస్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో శనివారం తెలంగాణ ఫార్మసీ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ షాపుల్లో పనిచేసే వారికి రూ.30వేల వేతనం, ఆరోగ్య రక్షణ కల్పించేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణ మెడికల్ ఫోరం నుంచి సంజయ్‌రెడ్డి, కుమార్ ప్యానెల్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఫార్మసిస్టుల జిల్లా అధ్యక్షుడు సురేష్, సంజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కోడేరు/పెద్దకొత్తపల్లి: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా గణాంక అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. కోడేరు, పెద్దకొత్తపల్లి కేజీబీవీలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా కూరగాయలు, ఆకుకూరలతో వంట చేయాలని, భోజనంలో నాణ్యత లోపిస్తే సహించమన్నారు. అదేవిధంగా పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీసీడీఓ సూర్యచైతన్య, సందీప్ పాల్గొన్నారు.


కోడేరు కేజీబీవీ వంటగదిని పరిశీలిస్తున్న గణాంక అధికారి మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తున్న రాజేష్‌రెడ్డి

తాడూరు: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ నాయకుడు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని చర్లిటిక్యాలలో శనివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం ఇంటింటికెళ్లి ఆరు గ్యారంటీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ రోహిణి, బాల్‌రెడ్డి, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి, కృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, చంద మల్లయ్య, కోటీశ్వర్, నారాయణ, మల్లేష్ పాల్గొన్నారు.

చారకొండ: మండలంలోని జూపల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, ఆయన అనుచరులు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం స్వగ్రామానికి వచ్చిన వీరికి పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు.

నేటి నుంచి మున్సిపల్ కార్మికుల సమ్మె

కొల్లాపూర్: సమస్యల పరిష్కారం కోసం ఆదివారం నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు మున్సిపల్ కార్మికులు ప్రకటించారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటరమణ, ప్రసాద్, రమణ, రాము, ఈశ్వర్, శేఖర్, రఘువీర్‌గౌడ్, భగవాన్, సతీష్ పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



చారకొండ: మండలంలోని మర్రిపల్లిలో శనివారం సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నరేష్‌నాయక్ మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవరెడ్డి, కార్యదర్శి రవిశంకర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: మండలంలోని యాపట్లలో ఉపసర్పంచ్ అజయ్‌కుమార్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యదర్శి లక్ష్మణ్, జహంగీర్, రాజు, పరమేష్, వెంకటేష్, సుల్తాన్, బిచ్చన్న పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్: మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ సత్యం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

కొల్లాపూర్: పట్టణానికి పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో శనివారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముందుగా జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ మాట్లాడుతూ కొల్లాపూర్‌కు హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలతోపాటు మరో పాలిటెక్నిక్ కళాశాల, పెద్దకొత్తపల్లికి జూనియర్ కళాశాలను మంజూరు చేయడం హర్షణీయమన్నారు. బాబా, శ్రీరాంయాదవ్, ఫైజు, రవి, గురు ముదిరాజ్, అభిషేక్, ఇమ్రాన్, కుమార్, రహీం, శామిత్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

తాడూరు: బీజేపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కొండా మణెమ్మ అన్నారు. మండలంలోని పాపగల్‌లో శనివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. నాగేష్, ఎంపీటీసీ శారద, శ్రీశైలం, నారాయణ, బాలస్వామి, మహేష్, ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

అచ్చంపేట: మండలంలోని సింగారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌భీమా సమక్షంలో సురేష్, శ్యాంసుందర్, బోరం సతీష్ బీజేపీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆంజనేయులు, హమీద్, బాలకృష్ణయాదవ్, బాలరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తిరూరల్: మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో కార్మికులు భిక్షాటన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.

తెలకపల్లి: మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, సరస్వతి, గీతారాణి, స్వప్న, ప్రశాంతి, పార్వతమ్మ, శాంతమ్మ, పద్మ, కృష్ణమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

తాడూరు: మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎంపీపీ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాజేశ్వరి, తిరుపతమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో రైతుల పాదాలు కడుగుతాం

అచ్చంపేట: నల్లమల ప్రాంతంలోని ప్రతి ఎకరాకూ సాగునీరందించి, కృష్ణాజలాలతో రైతుల పాదాలు కడుగుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మంజూరైన తర్వాత కూడా ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ భగీరథ యత్నంతో తాగునీటి పథకం పూర్తి చేశామని, 2.6 టీఎంసీల సామర్థ్యంతో ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు పి.మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ, మున్సిపల్ వైస్‌చైర్మన్ శైలజ, ఆర్డీఓ గోపీరాం, డీఎస్పీ కృష్ణకిశోర్, సీఐ అనుదీప్, మాజీ చైర్మన్ తులసీరాం, జెడ్పీటీసీ రాంబాబునాయక్ ఉన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

అచ్చంపేట రూరల్: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసి పథకాలను అమలు చేస్తోందని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని పల్కపల్లి కొత్త చెరువులో లక్షా 45వేల చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సాయిరెడ్డి, శ్రీను, కాశీం, సత్యనారాయణ, బాలస్వామి, తిరుపతి, దశరథం, శేఖర్, కుర్మయ్య పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత తప్పనిసరి..

నాగర్‌కర్నూల్ క్రైం: విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యాధికారి నారాయణస్వామి సూచించారు. జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల కళాశాల వసతిగృహంలో శనివారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల బారిన పడితే వెంటనే ఆస్పత్రిలో సంప్రదించాలని తెలిపారు. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ పి.తరంగిణి, సూపర్‌వైజర్ రమాదేవి, రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యం వీడాలి

తాడూరు: అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రజాసమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీపీ శ్రీదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పనితీరుపై సభ్యులు ఎండీ సమ్మద్‌పాషా, రమణ, నిరంజన్, రమేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీలో మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నా.. ఏమాత్రం చలనం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. పీహెచ్‌సీలో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి సంతోష్ అభిరాంకు ఎంపీపీ సూచించారు. అంతారంలో తాగునీటి పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేయించాలని సర్పంచ్ జయమ్మ కోరారు. సమావేశంలో వైస్‌ఎంపీపీ శివలీల, తహసీల్దార్ ప్రమీల, ఎంపీడీఓ గంగామోహన్ తదితరులు ఉన్నారు.

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

కొల్లాపూర్: పరిసరాల శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటారని కొల్లాపూర్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తులు జ్యోత్స్న గుంటి, ఆర్‌వీఎస్‌ఎస్ మిథున్ తేజ అన్నారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ హరికృష్ణ, ఏజీపీ వసంతరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో ఆనందంగా గడపాలి

బిజినేపల్లి: జీవితంలో ఎన్నో కష్ట నష్టాలు, బాధలు అనుభవించిన వృద్ధులు.. జీవిత చరమాంక దశలో ఆనందంగా గడపాలని లీగల్ సర్వీసెస్ అథారిటీ జిల్లా కార్యదర్శి జి.సబిత అన్నారు. మండలం కేంద్రంలోని లూర్దునగర్ ప్రశాంతి నిలయంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో వృద్ధులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. కార్యక్రమంలో మౌనిక, మధుసూదన్‌రావు, శ్రీరాంఆర్య, భవాని పాల్గొన్నారు.

ఆశావర్కర్ల వంటావార్పు

అచ్చంపేట రూరల్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ఆశావర్కర్లు వంటావార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆశావర్కర్ల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు.

తెలకపల్లి: ఆశావర్కర్ల నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకురాలు చంద్రకళ, రైతు సంఘం నాయకుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో స్వప్న, కుర్వమ్మ, శ్రీలత, విజయ్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: ఆశావర్కర్ల వేతనాలు పెంచాలని ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆశావర్కర్లకు మద్దతు ప్రకటించారు.

కల్వకుర్తిరూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆశావర్కర్లు చేపట్టిన సమ్మె కొనసాగింది. కార్యక్రమంలో ఆంజనేయులు, రేణుక, రసికా సుల్తానా, సునీత, చంద్రమ్మ, మంజుల, వెంకటమ్మ పాల్గొన్నారు.

16మందిపై బైండోవర్ కేసులు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లావ్యాప్తంగా సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్‌శాఖ నిర్వహించిన దాడుల్లో పట్టుబడిన 16మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్‌శాఖ జిల్లా అధికారి షేక్ ఫయాజుద్దీన్ శనివారం తెలిపారు. తెల్కపల్లి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ సర్కిల్ పరిధిలో దాడులు నిర్వహించి 2,680 లీటర్ల బెల్లంపానకం ధ్వంసం చేశామని, 28లీటర్ల నాటుసారా, 6లీటర్ల అక్రమ మద్యం, 960 కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మూడు వాహనాలు సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

‘గృహలక్ష్మి’తో సొంతింటి కల సాకారం

బిజినేపల్లి: గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల సాకారమవుతుందని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా పలు గ్రామాల్లో పదేళ్ల ప్రజా ప్రస్థానంలో ఎమ్మెల్యే మర్రన్న యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర సంపద పెంచి పేదలకు పంచడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ జక్కా రఘునందన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాప్రస్థానం యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

అప్రమత్తతో ఆన్‌లైన్ మోసాలకు అడ్డుకట్ట


చారకొండ మండలం దొంతులగుట్టతండాలో అవగాహన కల్పిస్తున్న బ్యాంకర్లు

చారకొండ: ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందని ఏపీజీవీబీ మేనేజర్ శివప్రసాద్ అన్నారు. మండలంలోని దొంతులగుట్ట తండాలో శనివారం ఖాతాదారులకు బ్యాంకు సేవలపై కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఖాతాదారులు బ్యాంకు సంబంధిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోజురోజుకూ ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్నాయని, ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనంతరం ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాలపై కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఎఫ్‌ఎల్‌సీ కోటేశ్వర్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ జయ, సంపత్‌రెడ్డి, బ్యాంకుమిత్ర కవిత, రాఘవేంద్ర, బద్రి పాల్గొన్నారు.

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరులో ఏపీజీవీబీ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాసత్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాకారులు పలు అంశాలపై ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగారెడ్డి, ఏపీజీవీబీ మేనేజర్ మన్మోహన్, ఫీల్డ్ ఆఫీసర్ సిరిల్, క్యాషియర్ నారాయణ, ఎఫ్‌ఎల్‌సీ సురేష్‌రెడ్డి, రాజేష్, కరుణాకర్ పాల్గొన్నారు.

అమ్రాబాద్: పొదుపు పద్ధతులు పాటించడం వల్ల ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని ఏపీజీవీబీ మేనేజర్ బాలరాజు అన్నారు. ఎంవీ రూరల్ ఫోక్ సంస్థ ఆధ్వర్యంలో పదర గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత నిర్వహించారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ సాయిరాం, శేఖర్, రాఘవేంద్ర బద్రి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

కోడేరు: గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని సర్పంచ్ వెంకటస్వామి కోరారు. మండలంలోని కొండ్రావుపల్లిలో శనివారం డ్రెయినేజీ, సీసీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ నిధులు రూ.33లక్షలతో సీసీరోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, చంద్రయ్య, అంజి, రమేష్ పాల్గొన్నారు.

స్వాధీనతా ప్రకటన - ఋణగ్రహీత నోటీసు రిజిస్టర్ పోస్ట్ A/D ద్వారా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంగనూర్ బ్రాంచ్ (21931), నాగర్‌కర్నూల్ జిల్లా - 509203. sbi.21931@sbi.co.in

ఖాతా నం. TL62507440208/CC62507441224 తేదీ: 03.10.2023

To, శ్రీ తుడి అంజి రెడ్డి తండ్రి తుడి రామకృష్ణ రెడ్డి, ఇ.నం.4-204/1, మంగనూర్, నాగర్‌కర్నూల్ - 509203.సెల్ : 8179895966.

డియర్ సర్/మేడమ్,

రూల్ 8(1)

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 27-07-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, ఋణగ్రహీత శ్రీ తుడి అంజిరెడ్డి తండ్రి తుడి రామకృష్ణా రెడ్డి, ఇ.నం.4-204/1, మంగనూరు, నాగర్‌కర్నూల్ జిల్లా-509203, ఫోన్ నం: 8179895966 వారిని డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తం 27-07-2023 నాటికి రూ.8,87,602/- (ఎనిమిది లక్షల ఎనభైఏడు వేల ఆరువందల రెండు రూపాయలు మాత్రమే) మరియు 28-07-2023 నుండి వడ్డీ మరియు ఇతర చార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని కోరడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 03 అక్టోబర్ 2023న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారం జరపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా మొత్తం 27-07-2023 నాటికి రూ.8,87,602/- (ఎనిమిది లక్షల ఎనభైఏడు వేల ఆరువందల రెండు రూపాయలు మాత్రమే) మరియు 28-07-2023 నుండి దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలు, వ్యయాలు మొదలైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జీకు లోబడి ఉంటాయని ముఖ్యంగా ఋణగ్రహీత/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

నాగర్‌కర్నూల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదైన సేల్ డీడ్ నం.7540/2016 తేది 13-06-2016 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నం.10283/2016 తేది 17-08-2016 ప్రకారం శ్రీ తుడి అంజిరెడ్డి తండ్రి తుడి రామకృష్ణా రెడ్డికి చెందిన నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలం, మంగనూరు శివారు మరియు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం.526/1/2లోని 1209.00 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: టి. రాఘవేందర్ రెడ్డి భూమి, దక్షిణం: దాసరి సత్తయ్య భూమి, తూర్పు: ఉప్పరి రాములు భూమి, ఉత్తరం: దాసరి సత్తయ్య భూమి.

తేది: 03-10-2023,
ప్రదేశం: మంగనూర్ బ్రాంచ్ సం/- అధీకృత అధికారి

స్వాధీనతా ప్రకటన - ఋణగ్రహీత నోటీసు రిజిస్టర్ పోస్ట్ A/D ద్వారా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మంగనూర్ బ్రాంచ్ (21931), నాగర్‌కర్నూల్ జిల్లా - 509203. sbi.21931@sbi.co.in

ఖాతా నం. TL62507438618 / CC62507441371 తేదీ: 03.10.2023

To, శ్రీ తుడి రాఘవేందర్ రెడ్డి తండ్రి తుడి రామకృష్ణ రెడ్డి ఇ.నం.4-204/1, మంగనూర్, నాగర్‌కర్నూల్. సెల్ : 8247281194.

డియర్ సర్/మేడమ్,

రూల్ 8(1)

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 27-07-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, ఋణగ్రహీత శ్రీ తుడి రాఘవేందర్ రెడ్డి తండ్రి తుడి రామకృష్ణా రెడ్డి, ఇ.నం.4-204/1, మంగనూరు, నాగర్‌కర్నూల్, ఫోన్ నం: 8247281194 వారిని డిమాండ్ నోటీసులో తెలిపిన మొత్తం 27-07-2023 నాటికి రూ.10,02,187/- (పది లక్షల రెండు వేల నూటఎనభైఏడు రూపాయలు మాత్రమే) మరియు 28-07-2023 నుండి వడ్డీ మరియు ఇతర చార్జీలను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాలని కోరడమైనది.

ఋణగ్రహీత సదరు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8 మరియు 9తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 03 అక్టోబర్ 2023న స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఎలాంటి వ్యవహారం జరపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా మొత్తం 27-07-2023 నాటికి రూ.10,02,187/- (పది లక్షల రెండు వేల నూటఎనభైఏడు రూపాయలు మాత్రమే) మరియు 28-07-2023 నుండి దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలు, వ్యయాలు మొదలైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జీకు లోబడి ఉంటాయని ముఖ్యంగా ఋణగ్రహీత/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

నాగర్‌కర్నూల్ జిల్లా రిజిస్ట్రార్ మరియు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వద్ద నమోదైన సేల్ డీడ్ నం.7539/2016 తేది 13-06-2016 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నం.10284/2016 తేది 17-08-2016 ప్రకారం శ్రీ తుడి రాఘవేందర్ రెడ్డి తండ్రి తుడి రామకృష్ణా రెడ్డికి చెందిన నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినేపల్లి మండలం, మంగనూరు శివారు మరియు గ్రామం మరియు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నం.526/1/2లోని 1089.00 చ.గజాల విస్తీర్ణం గల ఖాళీ భూమి యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: టి. రాఘవేందర్ రెడ్డి భూమి, దక్షిణం: దాసరి సత్తయ్య భూమి, తూర్పు: ఉప్పరి రాములు భూమి, ఉత్తరం: 12 అడుగుల రోడ్డు.

తేది: 03-10-2023, ప్రదేశం: మంగనూరు బ్రాంచ్ అధీకృత అధికారి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com